Series JBB/C

SET-4

Code No. 57/C

Roll No. [ ][ ][ ][ ][ ][ ][ ][ ]

Candidates must write the Code on the title page of the answer-book.

| | సూచనా | | NOTE |
|---|---|---|---|
| (I) | ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి. | (I) | Please check that this question paper contains **11** printed pages. |
| (II) | విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి. | (II) | Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (III) | **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి. | (III) | Please check that this question paper contains **17** questions. |
| (IV) | సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుససంఖ్యను రాయండి. | (IV) | Please write down the Serial Number of the question in the answer-book before attempting it. |
| (V) | ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు. | (V) | 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

This Question Paper is divided into **four** Sections :

| | |
|---|---|
| Section A : Reading Comprehension | *10 Marks* |
| Section B : Writing | *14 Marks* |
| Section C : Grammar | *24 Marks* |
| Section D : Literature | *32 Marks* |

## విభాగం – ఎ *(10 Marks)*

**1.** ఈ కింది గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎన్నుకొని రాయండి : *5×2=10*

ఆంధ్ర భాషకు అద్భుతమైన సేవ చేసిన పాశ్చాత్యులలో ఒకరు సి.పి. బ్రౌన్. వీరి పూర్తిపేరు చార్లెస్ ఫిలిఫ్స్ బ్రౌన్. తండ్రి డేవిడ్ బ్రౌన్. ఈ మహనీయుడు 10-11-1878 వ తేదీన కలకత్తాలో జన్మించారు. ఈస్టిండియా కంపెనీవారి ఉద్యోగంలో చేరి 1821 లో "కడప" జిల్లాకు అసిస్టెంట్ కలక్టరుగా వచ్చారు. తెలుగు భాషపై, సంస్కృతిపై మక్కువ పెంచుకుని కడప కేంద్రగా పరిశోధనలు, రచనలు సాగించారు. బ్రౌన్ దొరను నిజానికి ఒక వ్యక్తిగా గాక "గొప్ప సాహిత్య సంస్థగా" పరిగణించాలి.

అనేకములైన తాళపత్రగ్రంథాలను ఎంత ధనవ్యయమైనాసరే లెక్క పెట్టక తన ఉద్యోగుల ద్వారా తెప్పించుకున్నారు. దాదాపు 25 (ఇరవై అయిదు) మందికి పైగా పండితులకు జీతభత్యాలిచ్చి, సేకరించినతాళపత్రాలకు శుద్ధ ప్రతులు వ్రాయించారు. వేమనపద్యాలను మొదటి సారిగా 1827 న సేకరించి, ముద్రించి, తెలుగువారికి అందించిన ఘనత సి.పి. బ్రౌన్ దొరదే, అదే సంవత్సరం అంటే 1827 లోనే "ఆంధ్ర గీర్వాణఛందము" వ్రాసారు అక్షరమాల క్రమంలో 1832 లో ప్రారంభించి 1852 లో పూర్తిచేసి "ఇంగ్లిషు–తెలుగు" డిక్షనరీ (నిఘంటవు) తెలుగు జాతికి అందించారు. ఈ విషయంలో "ఏనుగుల వీరాస్వామి" బ్రౌన్‌కు ఎంతో సహకరించారు. ఈ ఏనుగుల వీరాస్వామయ్యగారు వ్రాసిన "కాశీయాత్ర" ను గురించినపుస్తకం చారిత్రకత దృష్ట్యాచాలావిలువైనది. తెలుగు జాతికి, భాషకు ఎనలేని సేవలందించిన బ్రౌన్ ప్రాతఃస్మరణీయుడు. ఈయన 12 డిశంబరు 1884 లో లండన్‌లో స్వర్గస్థులయ్యారు.

**ప్రశ్నలు :**

(i) బ్రౌన్ దొర "వేమన పద్యాలను" ఎప్పుడు వెలుగులోనికి తెచ్చారు.

(అ) 1821 న

(ఆ) 1827 న

(ఇ) 1832 న

(ఈ) 1852 న

(ii) సి.పి. బ్రౌన్ దొర సేకరించిన గ్రంథాలు ఏవి ?

(అ) తాళపత్ర గ్రంథాలు

(ఆ) తామ్రపత్ర గ్రంథాలు

(ఇ) స్వర్ణపత్ర గ్రంథాలు

(ఈ) రజితపత్ర గ్రంథాలు

(iii) బ్రౌన్ – "ఇంగ్లీషు–తెలుగు–డిక్షనరీ" (తెలుగు నిఘంటువు) వెలువడిన సంవత్సరము ఏది ?

(అ) 1827

(ఆ) 1878

(ఇ) 1852

(ఈ) 1832

(iv) సి.పి. బ్రౌన్ తండ్రిపేరేమిటి

(అ) రాబర్ట్ బ్రౌన్

(ఆ) డేవిడ్ బ్రౌన్

(ఇ) ఫాదర్ బ్రౌన్

(ఈ) ఫిలిప్స్ బ్రౌన్

(v) ఏనుగుల వీరాస్వామయ్య రచించిన గ్రంథం ఏది ?

(అ) దేశ యాత్ర

(ఆ) పాద యాత్ర

(ఇ) కాశీ యాత్ర

(ఈ) తీర్థ యాత్ర

## విభాగం – బి

***(14 Marks)***

**2.** 'నల్లగొండ' జిల్లా మిర్యాలగూడ నివాసి శ్రీహరి తమప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న "మంచినీటిసమస్యను" వారి ఇబ్బందులను, అధికారుల నిర్లక్ష్యాన్ని వివరిస్తూ "నమస్తే తెలంగాణ" దినపత్రిక – సంపాదకులు హైద్రాబాద్ నకు వ్రాసినట్లుగా ఒక లేఖ రాయండి. *1×6=6*

**3.** నీపేరు పద్మావతి దీపావళినాటి సాయంత్రం చక్కగాముస్తాబై హుషారుగా బాణాసంచా కాలుస్తున్నావు. నీవు నిర్లక్ష్యంగా కాల్చి విసిరిన టపాసులు పేలి నిల్చుని చూస్తున్న పిల్లవాడి ముఖానికి తగిలి గాయమయ్యింది. ఇది చూసి ఎంతో బాధపడిన నీవు, నీమనస్సులోని భావాలను దినచర్య (డైరీ) రూపంలో రాయండి. *1×4=4*

**4.** నీపేరు 'శాంతారాం' రంగారెడ్డి జిల్లా మణికొండ గ్రామం విద్యాభారతి పబ్లిక్ స్కూల్లో 10 వ తరగతి చదువు తున్నావు. మీ బడిలో నిర్వహించబడిన "శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన" ను (Science Fair) గురించి ఈ క్రింద ఇచ్చిన ఆధారాలతో "ప్రజాశక్తి" దిన పత్రికకు ఒక వార్తా నివేదిక తయారు చేయండి.

ఆధారాలు :

ప్రదర్శనకు హాజరైన ఇతర పాఠశాలల విద్యార్థులు, విశిష్ట అతిథిగా విచ్చేసిన BHEL జనరల్ మేనేజరు, ఇతర శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు, ముఖ్య అతిథి – రాష్ట్రం విద్యా శాఖ మంత్రిగారు, అలరించిన స్టాల్స్, వివిధ ప్రాజక్టులు, పెద్ద ఎత్తున తరలి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు – ముగ్ధులైన మంత్రి వర్యులు పాఠశాల అభివృద్ధికి భారీగా ప్రకటించిన విరాళం. *1×4=4*

## విభాగం – సి **(24 Marks)**

**5.** ఈ కింది పద్యపాదానికి గణవిభజనచేసి దిగువున ఇవ్వబడిన ప్రశ్నలకు క్రింద గల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి : *3×1=3*

"ధరసింహాసనమై నభంబుగొడుగైతద్దే వతల్ భృత్యులై"

(i) ఈ పై పద్యపాదము ఏ వృత్తపద్యానికి చెందినది ?

(అ) ఉత్పలమాల

(ఆ) శార్దూలము

(ఇ) మత్తేభము

(ఈ) చంపకమాల

(ii) పై పద్యపాదములో గల గణాలు ఏవి ?

(అ) స, భ, ర, న, మ, య, వ

(ఆ) భ, ర, న, భ, భ, ర, వ

(ఇ) మ, స, జ, స, త, త, గ

(ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(iii) పై పద్యపాదములో యతి మైత్రి ఎన్నో అక్షరం ?

(అ) 10వ అక్షరం

(ఆ) 14వ అక్షరం

(ఇ) 13వ అక్షరం

(ఈ) 12వ అక్షరం

**6.** ఈ క్రింది ప్రశ్నలకు ఆడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) "ఢిల్లీ నగరమునందలి మేడలు గగనమును తాకు చున్నవి."

ఈ వాక్యములో గల అలంకారము ఏది ?

(అ) అర్థాంతరన్యాసాలంకారం

(ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) ఉపమాలంకారం

(ఈ) ఉత్ప్రేక్షాలంకారం

(ii) క్రమాలంకారమునకు ఉదాహరణ :

(అ) శ్రీరామచంద్రుడు సత్య, ధర్మ పరాక్రమములకు నెలవు

(ఆ) శ్రీకృష్ణుడు బలరాముడు సోదరులు

(ఇ) వాణీ, లక్ష్మీ, కాళీదేవతలు విద్య, ధనము, శక్తిని ప్రసాదిస్తారు

(ఈ) దేశం కోసం తమవిద్య, ధనము, సర్వశక్తులను అర్పించినవారిని త్యాగమూర్తులంటారు

(iii) అర్థాంతర న్యాసాలంకార మనగా :

(అ) విశేషము సామాన్యముతో విభేదించుట

(ఆ) సామాన్యమును విశేషముతో పోల్చుట

(ఇ) విశేషమును సామాన్యములో ఆరోపించుట

(ఈ) విశేషమును సామాన్యముతో సమర్థించుట

**7.** ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) "బహువ్రీహి" సమాసలక్షణము :

(అ) ఉభయ పదార్థప్రాధాన్యము

(ఆ) అన్యపదార్థప్రాధాన్యము

(ఇ) పూర్వపదార్థప్రాధాన్యము

(ఈ) ఉత్తర పదార్థ ప్రాధాన్యము

(ii) "తల్లి దండ్రులు" ఇది యే సమాసము ?

(అ) ద్విగు సమాసము

(ఆ) రూపక సమాసము

(ఇ) ద్వంద్వసమాసము

(ఈ) బహువ్రీహి సమాసము

(iii) ద్విగు సమాసమునకు ఉదాహరణ :

(అ) నాలుగువేదములు

(ఆ) త్రినేత్రుడు

(ఇ) నగరారణ్యము

(ఈ) ఇవేవీ కాదు

**8.** ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) పేదాది శబ్దములు ఏవి ?

(అ) పేద, బీద, గొడ్డు, గోద, బాలింత మొ॥వి

(ఆ) పేద, బీద, చెట్లు, చేమ, బాలింత మొ॥వి

(ఇ) పేద, బీద, మనుమ, జన, బాలింత మొ॥వి

(ఈ) పేద, బీద, కనుమ, ధృవ, బాలింత మొ॥వి

(ii) త్రిక సంధికి ఉదాహరణ ఏది ?

(అ) ముప్పిధము

(ఆ) క్రొవ్విధము

(ఇ) అవ్విధము

(ఈ) ఇవేవీ కాదు

(iii) "పడ్వాదులు పరంబగునపుడు, ముపర్ణ కంబునకులోప, పూర్ణ బిందువులు, విభాషనగు." ఈ సూత్రమునకు సరైన ఉదాహరణ ఏది ?

(అ) తత్తరపడు

(ఆ) భయపడు

(ఇ) క్రిందపడు

(ఈ) జారిపడు

**9.** ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబు ఇవ్వండి : *3×1=3*

(i) "ఆమ్రేడితంబు పరంబగునపుడ కడాదులందొలి యచ్చుమీది వర్ణంబులకెల్ల నదంతంబగు ద్విరుక్తట కారం బగు" ఈ సూత్రమునకు సరైన ఉదాహరణ ఏది ?

(అ) కట్టమీద

(ఆ) కట్టకడ

(ఇ) కట్టెదురు

(ఈ) పట్టుబడు

(ii) గ, స, డ, ద వా దేశ సంధికి ఉదాహరణ :

(అ) తళుకు గజ్జెలు

(ఆ) నేతిగారెలు

(ఇ) నూనె గానుగ

(ఈ) కూరగాయలు

(iii) "సరసపు మాట" ఈ ఉదాహరణ ఏ సంధికి చెందినది ?

(అ) పుంప్వాదేశ సంధి

(ఆ) పడ్వాది సంధి

(ఇ) గ స డ ద వా దేశ సంధి

(ఈ) ఇవేవీ కాదు

**10.** ఈ క్రింది వాక్యాలలోని పర్యాయ పదాలు గుర్తించి రాయండి : *3×1=3*

(i) ఆపదలో ఆదుకునే చేతులు, పెద్దలకు నమస్కరించే కరములు ధన్యములు.

(ii) కాంచనాభరణాలంటే కాంతలకెంతో ముద్దు. మరి ఆకనకపుధరలు చుక్కల్ని ముద్దెడతాయే – ఎలా ?

(iii) పరమశివుడు కంఠమున సర్పాలను, గొంతులో విషమును ధరించి, లోక రక్షణ చేసాడు.

**11.** ఈ క్రింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి సొంత వాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) కొంగ జపం

(ii) గాడిద చాకిరి

(iii) నల్లికుట్లోడు

(iv) కన్నెర్రచేయుట

**12.** ఈ క్రింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి : *2×1=2*

(i) పిట్ట కొంచము కూత ఘనము

(ii) కోటి విద్యలు కూటి కొరకే

(iii) ఏనుగ్గాసున్నా గుర్రమంతెత్తు

(iv) అక్క చుట్టమైతే లెక్క చుట్టమా !

## విభాగం – డి *(32 Marks)*

**13.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరేసి (100) పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక 'రిటైర్డ్ రెవిన్యూ ఆఫీసర్' అధ్యక్షత వహించడ మేమిటి ? అని రచయిత ఎందుకు అనుకున్నాడు ?

(ii) "కొత్త బాట" పాఠం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పులను విశ్లేషించండి ?

(iii) పత్రికలలో సంపాదకీయాలకు, సాధారణ వార్తాంశాలకు మధ్య ఉన్న భేదం ఏమిటి ?

(iv) తెలంగాణము "ఈజిప్టు" వలె "ప్రపంచపు అంగడి". అనడానికి గల కారణాలు రాయండి ?

**14.** ఈ కింది ప్రశ్నలలో **మూడింటికి** అరవయ్యేసి (60) పదాలలో సమాధానాలు రాయండి : *3×2=6*

(i) మనుమరాలి మాటలువిని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు ?

(ii) "ఎంత చెడ్డగని, ఎంత బాగా బతికిన గని ఇంకోణి ఆసరతోటి మంది భుజాలెక్కి నడవకుండ పయినం సాగితెసాలు" అన్న అక్కమాటల్లోని ఆంతర్యం ఏమై ఉంటుంది ?

(iii) సంపాదకీయాల్లోని భాష – శైలి ఎలా ఉంటుంది ?

(iv) నాటి తెలంగాణలో కూడా తెలుగుభాష ఉచ్చస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలరు ?

**15.** ఈ కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థమును రాయండి : *1×6=6*

(i) అనవుడు నల్లనవ్వి కమలాననయిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము, విశ్వనా
థుని పేర్మినెంద అతిథుల్ చనుదెంచినడాకామధేనువుం
బనిగొని నట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్ ॥

(ii) కారే రాజులు ? రాజ్యముల్ గలుగవే ? గర్వోన్నతిం బొందరే ?
వారేరే సిరి మూటగట్టుకొని పోవం జాలిరే ? భూమిపైఁ
పేరైనంగలదే ? శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు ? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా !

**16.** ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **రెండింటికి** నూరేసి (100) పదాలలో సమాధానములు రాయండి : *2×3=6*

(i) "వీర తెలంగాణ" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో సంక్షిప్తంగా రాయండి.

(ii) శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగ పడతాయో విశ్లేషించిరాయండి ?

(iii) "ఎడారి దిబ్బలు దున్నితే ఫలమే ముందనకు" అంటూ సి.నా.రె. జీవన భాష్యం ద్వారా ఇచ్చిన సందేశం ఏమిటి ?

(iv) నేడు నగర జీవనం ఎందుకు సంక్లిష్టంగా మారిందో 'నగరగతం' పాఠం ఆధారంగా విశ్లేషించండి.

**17.** ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** నూట ఇరవయ్యేసి (120) పదాలలో జవాబులు రాయండి : *2×4=8*

(i) యువరాజు కావలసిన శ్రీరాముడు ఎందుకు "వనవాసమునకు" వెళ్లవలసివచ్చింది ?

(ii) హనుమంతుడు సీతను దర్శించి, ఎట్లు ఊరడించెను ?

(iii) శ్రీరాముడు "రావణుని" సంహరించిన విధము తెలుపండి ?

(iv) విభీషణుని ధర్మగుణములు ఎటువంటివి ? ఆయనరావణునకు చేసిన హితబోధ ఎట్టిది ?